క్లుప్తంగా

దివ్యాంగులకు రాయితీ బస్‌పాసులు

మధిర: మధిర మున్సిపాలిటీలోని మడుపల్లిలో గ్రంథాలయం సెంటర్ వద్ద మంగళవారం దివ్యాంగులకు రాయితీ బస్‌పాసులను అందజేయటం జరుగుతుందని మధిర డిపో మేనేజర్ శంకర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 50శాతం రాయితీతో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లో తెలంగాణ రాష్ట్ర మంతా ప్రయాణించవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులకు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ప్రయాణికులకు అన్నదానం



మీనవోలులో అన్నం వడ్డిస్తున్న ఎస్సై వెంకటేష్

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు కట్లేరు బ్రిడ్జి వద్ద వాహనచోదకులకు (ప్రయాణికులకు) ఎస్సై పి.వెంకటేష్ అన్నదానం చేశారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రధాన రహదారిలో కట్లేరు వరద రావడంతో బ్రిడ్జి వద్ద రాకపోకలు నిలిపివేశారు. ఈ క్రమంలో మీనవోలు గ్రామస్తులు ప్రయాణికులకు భోజన వసతిని ఏర్పాటు చేయగా ఎస్సై వెంకటేష్ స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జానీబాషా, జమలయ్య, సందీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సరుకులు పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న లక్ష్మణరావు

ఎర్రుపాలెం: గత మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇబ్బందులు పడిన మండలంలోని ఎస్సీ కాలనీలోని పలువురు పేదలకు దాత నిత్యావసరాలు పంపిణీ చేశారు. సోమవారం కాంగ్రెస్ నాయకుడు మల్లెల లక్ష్మణరావు పేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిన్న వెంకటేశ్వర్లు, బాబురావు, వెంకటరత్నం, మోహన్‌రావు, జనార్దన్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించండి

సత్తుపల్లిరూరల్: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని గంగారం పీహెచ్‌సీ సూపర్‌వైజర్ శారారాణి అన్నారు. కాకర్లపల్లి బోడుకాలనీలో సోమవారం ఇంటింటికి వెళ్లి డ్రైడేపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఎం మంజుల, ఆశా కార్యకర్త జయమ్మ పాల్గొన్నారు.

ప్రజాసేవలో మల్లాది వాసు దంపతులు

మధిర: వరదల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్తగా చర్యల్లో భాగంగా మల్లాది వాసు, సవిత దంపతులు సోమవారం పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. వరదలు తగ్గిన ప్రాంతాల్లో బ్యాక్టీరియా చేరకుండా బ్లీచింగ్ చల్లారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్న మల్లాది వాసు దంపతులకు మధిర మున్సిపల్ కౌన్సిలర్లు కృతజ్ఞతలు తెలిపారు.

సొంత ఖర్చులతో పారిశుద్ధ్య పనులు



జేసీబీతో కాలువ తీయిస్తున్న కాటంరాజు

వైరారూరల్: మండలంలోని తాటిపూడి గ్రామంలోని బీసీకాలనీ మార్గంలో వర్షపు నీరు భారీగా నిల్వ ఉండడంతో స్థానికులు, వాహనదారులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ అల్లిక కాటంరాజు తన సొంత ఖర్చులతో జేసీబీని ఏర్పాటు చేసి పారిశుద్ధ్య పనులు చేయించారు. దాంతో స్థానికులు కాటంరాజును అభినందించారు.

హైదరాబాద్‌కు సర్వీస్‌లు పునరుద్ధరణ

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఆర్టీసీ డిపో నుంచి హైదరాబాద్‌కు బస్ సర్వీస్‌లను సోమవారం పునఃరుద్ధరించారు. అదే విధంగా తిరువూరు, అన్నపురెడ్డిపల్లి సర్వీస్‌లు కూడా నడుపుతున్నామని డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి తెలిపారు. విజయవాడకు రూట్ క్లియరెన్స్ రానందున సర్వీసు లేదన్నారు.

శతాధిక వృద్ధుడు మృతి

మధిర: మండలంలోని సైదల్లిపురానికి చెందిన శతాధిక వృద్ధుడు చల్లా నారాయణరెడ్డి (115) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. మృతునికి భార్య, ఐదుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

జనహృదయ నేత వైఎస్సార్

మహానేత వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

జనహృదయ నేత, ప్రజల గుండెల్లో చిర కాలం చెరిగిపోని సంతకం వైఎస్సార్ అని పలువురు వక్తలు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు సోమవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు, నాయకులు వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. భౌతికంగా దూరమై పదిహేనేళ్లు అవుతున్నా ఆ జ్ఞాపకాలు, ఆ రూపం ఇంకా చెరిగిపోలేదన్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల అన్నదానాలు చేయగా.. వృద్ధులకు పండ్లు అందించారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లి: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్



వైరా: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, నాయకులు



ముదిగొండ: అయ్యగారిపల్లిలో..



కల్లూరురూరల్: పేరువంచలో..



సత్తుపల్లిరూరల్: గంగారంలో..



వైరారూరల్: దాచాపురంలో..



కారేపల్లి: సినిమాహాల్ సెంటర్‌లో..



ఎర్రుపాలెం: వెంకటాపురంలో..



వేంసూరు: అడసర్లపాడులో..

శాశ్వత పరిష్కారం చూస్తాం..



బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా: ఇందిరమ్మకాలనీ ముంపుకు గురికాకుండా కాలనీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూస్తామని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. నల్ల చెరువు వరదతో ఇందిరమ్మకాలనీలో సుమారు 30 ఇళ్లు నీట మునగడంతో ఎమ్మెల్యే సోమవారం కాలనీలో పర్యటించి బాధితులతో మాట్లాడారు. కాలనీ ముంపుకు గురికాకుండా మరకట్ట నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తాత్కాలికంగా కాలనీని ఆనుకోని కాలువ నిర్మాణం చేపట్టాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్‌శాఖ అధికారులను, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ వేణును ఆదేశించారు. అనంతరం పలువురు మహిళలు, కాలనీ వాసులకు తాత్కాలికంగా అవసరమైన సరుకులు అందించాలని కోరారు. ఆయన వెంట మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు రంగారావు, వెంకటనర్సిరెడ్డి, సీతారాములు, రాజశేఖర్, శ్రీను, అశోక్, రత్నం, గంగరావు, శ్రీధర్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

లంకాసాగర్ ప్రాజెక్ట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే



కల్లూరురూరల్: ఇటుకరాళ్ల చెరువు వద్ద పడిన గండిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

పెనుబల్లి: మండలంలోని లంకాసాగర్ మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ కలసి సోమవారం పరిశీలించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలతో లంకాసాగర్ ప్రాజెక్ట్ పూర్తిగా నిండి 3 అడుగులపైన అలుగు పారుతుండటంతో.. పరిశీలించి లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాజెక్ట్ నుంచి అదనపు నీటిని త్వరితగతిన విడుదల చేసి ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు చేపట్టాలని నీటి పారుదల శాఖ, రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని చింతలకుంట చెరువును పరిశీలించి చెరువు కట్టను పటిష్ట పరచాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరెడ్డి, రామారావు, కరీముల్లా, చిన్న స్వామి, మాధవరెడ్డి, కిషోర్, ఆనందరావు పాల్గొన్నారు.

ఇటుకరాళ్ల చెరువును..

కల్లూరురూరల్: గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇటుకరాళ్ల చెరువుకు వరద పోటెత్తి గండి పడింది. మరింత ప్రమాదం జరగకుండా జలవనరుల శాఖ, రెవెన్యూశాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన గండిని పూడ్చివేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఇటుకరాళ్ల చెరువు పరిసరాలను, గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు దయానంద్, కల్లూరు ఆర్డీఓ రాజేంద్ర గౌడ్, తహసీల్దార్ సాంబశివుడు, కల్లూరు, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్లు నీరజ, ఆనంద్‌బాబు, జలవనరుల శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎస్ఐ సెయింట్‌జేమ్స్ చర్చి ప్రారంభం

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని వేంసూరురోడ్‌లో నూతనంగా నిర్మించిన సీఎస్ఐ సెయింట్ జేమ్స్ చర్చిని రెవరెండ్ డాక్టర్ కె.పద్మారావు బిషప్, విజయలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రార్థనలు చేశారు. అనంతరం ఆమెను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాస్టర్ క్లైమెంట్, డాక్టర్ ఎస్.కిరణ్‌కుమార్, డాక్టర్ ఎల్‌వీఆర్ స్రవంతి, వేము రత్నాకర్, జీఎం రాజు, దండు జగదీష్, టిజే సుందర్‌రావు, కొచ్చర్ల జయరాజు, సందీప్‌గౌడ్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ఎంపీ వద్దిరాజు..



సైంటిస్ట్ అశ్విని కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

కారేపల్లి: యువశాస్త్రవేత్త డాక్టర్ అశ్విని, తండ్రి మోతిలాల్ వరదల్లో చిక్కికొని ప్రాణాలు కోల్పోవడం పట్ల రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. సోమవారం కారేపల్లి మండలం గంగారంతండా గ్రామాన్ని సందర్శించి, మృతుల కుటుంబాన్ని పరామర్శించారు. ఉజ్వల భవిష్యత్ ఉన్న అశ్విని వరదల్లో చిక్కుకొని మృతి చెందటం బాధాకరమని, గొప్ప యువశాస్త్రవేత్తను దేశం కోల్పోయిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. అనంతరం తల్లి నేజి, సోదరుడు అశోక్ కుమార్‌ను ఆయన పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు హన్మకొండ రమేష్, సామేలు తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు ఇవ్వాలి: లింగాల కమల్‌రాజ్

ఎర్రుపాలెం: వరదల్లో మృతిచెందిన కుటుంబాలకు ప్రభుత్వం రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని మాజీ జెడ్పీ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు లింగాల కమల్‌రాజ్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని భవానిపురంలో నక్కలవాగులో కొట్టుకుపోయి మృతి చెందిన మలిశెట్టి సాంబశివరావు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మృతుని చిత్రపటానికి నివాళి అర్పించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మండలంలోని భీమవరంలో మాజీ జెడ్పీటీసీ కవిత నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా పర్యవేక్ష కరువైందన్నారు. దెబ్బతిన్న పంటలకు అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులు సాంబశివరావు, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, రామకోటేశ్వరరావు, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారావు, మల్లికార్జున్‌రెడ్డి, శ్రీనివాసరావు, భాస్కర్‌రెడ్డి, బాలరాజురెడ్డి, కిషోర్‌బాబు పాల్గొన్నారు.



ఎర్రుపాలెం: భవానీపురంలో మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న లింగాల కమల్‌రాజ్

కొనసాగుతున్న కట్లేరు వరద ఉధృతి

ఎర్రుపాలెం: మండలంలో కట్లేరుకు వరద ఉధృతి ఇంకా కొనసాగుతూనే ఉంది. దీంతో మీనవోలు – పెద్దగోపవరం లింక్ రోడ్డు వద్ద ప్రధాన రహదారిపై వరద జోరు తగ్గకపోవడంతో పోలీసులు రాకపోకలు నిలిపివేశారు. వరద పూర్తిగా తగ్గితేనే పంట నష్టాన్ని అంచనా వేయవచ్చని వ్యవసాయశాఖాధికారులు భావిస్తున్నారు.

సాగర్ కాల్వలను పరిశీలించిన అధికారులు



మైకుల ద్వారా ప్రచారం చేస్తున్న ఉద్యోగులు

ఏన్కూరు: భారీగా వరద వస్తుండడంతో వివిధ శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు మండలంలోని ఎన్నెస్పీ కాల్వలను ఆదివారం అర్ధరాత్రి వరకు పరిశీలించారు. పాలేరు జలాశయం ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యాన సాగర్ కాల్వల్లోకి నీరు చేరుతుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. నీరు ఉప్పొంగడం, కాల్వల కట్టలు తెగే అవకాశముందని భావిస్తూ అర్ధరాత్రి వరకు పర్యవేక్షించారు. అంతేకాక పరీవాహక ప్రాంత రైతులు అప్రమత్తంగా ఉండాలని మైక్‌ల ద్వారా ప్రచారం చేశారు. తహసీల్దార్ సీహెచ్.శేషగిరిరావు, ఎంపీడీఓ సకినాల రమేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చేప పిల్లలు వరదపాలు



లచ్చగూడెం చెరువుకు రక్షణ చర్యలు చేపడుతున్న మత్స్యకారులు

చింతకాని: మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు రైతులతో పాటు మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారు. మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన మత్స్య సంఘం సభ్యులు రూ.3.20 లక్షలు వెచ్చించి చేప పిల్లలను జూలై నెలలో చెరువులోకి వదిలారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు వరద నీరు ఉధృతంగా రావటంతో మత్స్యకారులు ఏర్పాటు చేసిన రక్షణ వలలు తెగిపోయి చేప పిల్లలు దిగువకు కొట్టుకుపోయాయి. రాత్రి సమయంలో అకస్మాత్తుగా వరద రావటంతో ఏమి చేయలేకపోయామని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. వరదల వలన తాము తీవ్రంగా నష్టపోయామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని మత్స్య సంఘం చైర్మన్ గొడుగు రమేష్ కోరారు.

రైతులు జాగ్రత్త వహించాలి



కొణిజర్ల: అంజనాపురంలో నీట మునిగిన వరిపంటను పరిశీలిస్తున్న ఏఓ బాలాజీ

కొణిజర్ల: అధిక వర్షాలతో పంటలకు నష్టాలు జరుగుతున్నాయని రైతులు జాగ్రత్త వహించాలని మండల వ్యవసాయాధికారి డి.బాలాజీ తెలిపారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పత్తిలో నీరు నిలిచి ఉండటం వల్ల వేరు కుళ్లు, కాండం కుళ్లు వచ్చే ప్రమాదం ఉందన్నారు. పొలాల్లో, చేలల్లో నీరు నిలిచి ఉండకుండా చూసుకోవాలన్నారు. ఆరు రోజుల వరకు ఎటువంటి ఎరువులు, పురుగుమందులు వేయొద్దన్నారు. మిరప తోటలు వేసే వారు మరో వారం రోజుల వరకు తోటలు వేయవద్దన్నారు. వేరు కుళ్లు వచ్చి మొక్కలు చనిపోయే అవకాశం ఉందన్నారు. తేమ అధికంగా ఉన్నందున రైతులు పొలాల వద్ద మోటర్లు ఆన్ చేయకుండా రెండు మూడు రోజులు వదిలేయడం మంచిదన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు



భక్తులకు అన్నం పెడుతున్న దాతలు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని వెంగళరావునగర్‌లో గల శ్రీభ్రమరాంభిక సమేత మల్లికార్జునస్వామి శివాలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీతో పాటు మాజీ కౌన్సిలర్ బాదరవాడ వేణు సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు రామడుగు గురుబ్రహ్మాచార్యులు, పద్మ, శరత్, శంకర్, శ్రీనివాసాచారి, బాలాజీ, శ్రీను పాల్గొన్నారు.

వరద బీభత్సం.. తీవ్ర నష్టం

- ధ్వంసమైన రహదారులు, కూలిన స్తంభాలు, ఇళ్లు
- దెబ్బతిన్న పంటపొలాలు
- కొనసాగుతున్న పునరావాస కేంద్రాలు
- పరిశీలిస్తున్న అధికారులు

వరద బీభత్సానికి పలు గ్రామాల్లోని ప్రధాన రహదారులు ధ్వంసమయ్యాయి. స్తంభాలు కిందపడిపోయాయి. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అలాగే వ్యవసాయ మోటార్లు కొట్టుకుపోగా.. మరికొన్ని నీటిలో మునిగిపోయాయి. వరద ఉధృతితో వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న పంటలు దెబ్బతినడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. పలుచోట్ల ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు కొనసాగుతున్నాయి. అధికారులు ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. నష్టపోయిన పంటపొలాలకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరగా.. దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



చింతకాని: గచ్చు బంధం వద్ద కొట్టుకుపోయిన రోడ్డు



ముదిగొండ: వల్లాపురం వద్ద మున్నేరు బ్రిడ్జీ



తల్లాడ: కోతకు గురైన మల్లారం-గంగదేవిపాడు రోడ్డు



వైరారూరల్: ముసలిమడుగు- నూతనముసలిమడుగు గ్రామాల మధ్యలో ధ్వంసమైన బీటీ రోడ్డు



ఎర్రుపాలెం: జమలాపురంలో కోతకు గురైన రహదారి



కొణిజర్ల: తీగలబంజర సమీపంలో..



ముదిగొండ: పండ్రేగుపల్లి వద్ద ధ్వంసమైన పత్తిచేను



మధిర: అల్పాహారాన్ని అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లతా, కమిషనర్ మహ్మద్ షఫీ ఉల్లా



కొణిజర్ల: అంజనాపురంలో నీటమునిగిన వరి పంట



చింతకాని: బాధితులకు భోజనం అందిస్తున్న తహసీల్దార్ అనంతరాజు



చింతకాని: మత్తేపల్లిలో..



బోనకల్: పునరావాస కేంద్రంలోని బాధితులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | మధిర వీరబాబు - 98498 64638
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎస్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

రవికుమార్ - 99499 27792
ఎస్. జయరాజు - 96528 68642